డోర్నకల్: నాగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

సీఎం రేవంత్‌రెడ్డి మహిళలను అవమానించారు

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

డోర్నకల్, ఆగస్టు 4: సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో మహిళలను అవమానించారని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం డోర్నకల్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ కూడా అర్హులైన రైతులకు కావడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలతో మోసం చేసి అదికారంలోకి వచ్చిందని, మహిళలకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ తల్లి నాగమ్మ(80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కౌన్సిలర్లు బోరగల్ల శరత్‌బాబు, వీరన్న, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజిత్‌మియా, బీఆర్ఎస్ నాయకులు మాన్యు పాట్నీ, కొత్త వీరన్న, కాలా యశోధర్‌జైన్, కందుల మధు, మల్లేశం, రహీం, వీరయ్య, విక్కీ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగుకు చెందిన బండి అనిల్‌రెడ్డి కుమారుడు రోహిత్‌రెడ్డి ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. రోహిత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలే వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్సీ వెంట జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, బండి లక్ష్మీరెడ్డి, అనిల్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ హరిప్రసాద్, బీ శ్రీను, మల్లేశ్ యాదవ్, శంకర్ ఉన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- పెద్దవంగర, తొర్రూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తొర్రూరు: ఖానాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర, ఆగస్టు 4: పల్లెల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ.9 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు, రామచంద్రు తండా జీపీ కాంపౌండ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిధులు అందిస్తుందన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించాలని, వైద్యులు సైతం ప్రజలను చైతన్య పర్చాలన్నారు. ప్రతి వీధిలో సీసీరోడ్డు వేస్తామని, ఎలాంటి సమస్యలున్నా నేరుగా తెలుపాలని సూచించారు. ప్రభుత్వం రుణమాఫీతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.

51 జీవోను రద్దుచేసి వేతనాలు పెంచాలి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు కసరబోయిన కుమారస్వామి జీపీ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. 51 జీవోను రద్దు చేసి జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, పీపీసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, మాజీ ఎంపీపీ సబిత, నాయకులు నిరంజన్‌రెడ్డి, మురళీగౌడ్, ఉప్పలయ్య, శ్రీనివాస్, సీతారాం, సత్యం, సుధాకర్, లింగమూర్తి, గోపాల్‌నాయక్, రాజుయాదవ్, నరేశ్, హరికృష్ణ పాల్గొన్నారు.

ఏరియా దవాఖాన భవన నిర్మాణానికి చర్యలు

తొర్రూరు: మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల ఏరియా దవాఖాన భవన నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఏరియా దవాఖాన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుగుణాకర్‌రాజు, ఆర్ఎంవో రమేశ్ ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. దవాఖానలో చేపట్టాల్సిన పనులను వివరించగా ఆమె సానుకూలంగా స్పందించారు. దవాఖాన నూతన భవన నిర్మాణంతో పాటు పూర్తి స్థాయి సిబ్బంది నియామకం, మౌలిక సౌకర్యాలు, రోగులకు అన్ని రకాల వైద్యసేవలు అందించేలా చేయాల్సిన ఏర్పాట్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీఎం, వైద్యారోగ్యశాఖ మంత్రిని సంప్రదించి త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైద్యులు శంకర్, విజయ్ ఉన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

గ్రామాల సమగ్రాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపురం, ఎస్వీకే తండా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా నిర్మించనున్న సీసీరోడ్ల పనులను ఆదివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్వరాజ్యం దిశగా ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. అనంతరం తొర్రూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన 257 మందికి రూ.76,49,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్‌లు పంపిణీ చేశారు. వైద్యం, ప్రజారోగ్యానికి సీఎం పెద్దపీట వేశారని, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, సంతోష్, హరీశ్, రవీందర్‌రెడ్డి, సురేశ్, కృష్ణమాచార్యులు, నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ బాధ్యులు

డీఈవోను వెంటనే తొలగించాలి

- అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలి
- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: అసమర్థ డీఈవోను వెంటనే తొలగించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 7న చేపట్టనున్న ధర్నా కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా విద్యాశాఖలో అర్హత లేని వారిని అక్రమంగా డిప్యుటేషన్ పేరుతో పని చేయిస్తున్నారని, వెంటనే వారి డిప్యూటేషన్లు రద్దు చేయాలన్నారు. డీఈవో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వివాదాస్పద వ్యవహార శైలిని ప్రదర్శిస్తున్నారని, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులపై దుర్భాషలాడడం ఇబ్బందిగా మారిందన్నారు. డీఈవో ఆఫీస్‌లో ఒక ఎస్జీటీ ఉపాధ్యాయుడికి అక్రమ డిప్యూటేషన్ ఇచ్చారని, ఆ డిప్యుటేషన్ రద్దు చేయాలని ధర్నా నోటీస్ ఇస్తే, తొలగించకుండా మళ్లీ అతడినే దొడ్డిదారిలో కొనసాగించేందుకు డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీగా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంపై జిల్లాలోని ఉపాధ్యాయులకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలపై ఈ నెల 7న డీఈవో ఆఫీస్ ఎదుట యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ, ప్రవీణ్, హరినాయక్, సురేశ్, మైసయ్య, భరత్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

తొర్రూరు: ఈ నెల 7న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో కార్యక్రమ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి రఫీ, మండల ఉపాధ్యక్షుడు చైతన్య, కార్యదర్శి రాయల్, రంజిత్, యాకూబ్, నాగు మీరా పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు చెల్లించాలి: టీపీటీఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న కవిత

నెల్లికుదురు, ఆగస్టు 4: ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆలేరు ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని, వెంటనే స్కావెంజర్లను నియమించాలన్నారు. మండల నోడల్ ఆఫీసర్ రాందాస్, టీపీటీఎఫ్ జిల్లా బాధ్యులు చంచు శ్రీశైలం, విష్ణువర్ధన్ రెడ్డి, రమేశ్, సైదులు, పాషా, మండల అధ్యక్షుడు బాలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘ నాయకులు పద్మావతి, రవి, ఉదయ్, కిరణ్, సురేశ్, నవీన్, హరీశ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కేసముద్రం: మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, ఆగస్టు 4: మండలంలోని కోరుకొండపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ బీరవెల్లి ప్రేమలతారెడ్డి మృతిచెందగా, ఆమె కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పరామర్శించారు. ప్రేమలతారెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, నాయకులు భూలోక్‌రెడ్డి, దమాకర్, వసంతరావు, శ్రీనివాస్ ఉన్నారు.

నాగేశ్వర్‌రావు కుటుంబానికి..

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఎన్ నాగేశ్వర్ రావు ఇటీవల మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు ఉన్నారు.

గూడూరులో..

గూడూరు: మండలంలోని మధనాపురం గ్రామానికి చెందిన లింగాల రామచంద్రారెడ్డి మృతి చెందగా, ఆదివారం ఆయన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొని పాడె మోశారు. అనంతరం కుటుంబ సభ్యులు, కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాధవరెడ్డిని పరామార్శించారు. అదే విధంగా గుడెంగలో ఇటీవల మృతిచెందిన తేజావత్ అమృనాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొమ్మాలు ఉన్నారు.

కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: ప్రజా కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కళాకారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కలలకు పుట్టినిల్లు అని, వేలాది మంది కళాకారులు ఉన్నారని, ప్రజా కళాకారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ నెల 7న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రజాకలల పండుగను జయప్రదం చేయాలన్నారు. పాండురంగాచారి, వేణు, రమేశ్, సాంబలక్ష్మి, యాకయ్య, అలీమ పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమానికి తరలిరావాలి

గార్ల, ఆగస్టు 4: సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిలాకు సాగునీరు అందించాలని, ఇల్లెందు రైతులకు న్యాయం చేయాలని సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అధ్యక్షతన ఇల్లెందులోని జగదాంబ సెంటర్‌లో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఒక ప్రకటనలో అన్నారు. బీఆర్ఎస్ నాయకులు నిరసనలో పాల్గొనాలని కోరారు.

వయనాడ్ బాధితులకు విరాళం అందించాలి

గార్ల, ఆగస్టు 4: కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో మహా ప్రళయం బాధితులకు విరాళం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హరినాయక్, గడ్డిపాటి రాజారావు, గోవింద్, కైబాబు, సత్యవతి, నాగమణి పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి ప్రభుత్వ 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమం ఉన్నందున గ్రామస్థాయిలో అధికారులతో కలిసి పథకంపై అవగాహన కల్పిస్తామన్నారు.కొందరు జిల్లా స్థాయి అధికారులు ఈ ప్రోగ్రాంకు ప్రత్యేక అధికారులుగా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ప్రజావాణిని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సైలు, పోలీసులు జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ర్యాష్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే తమ ప్రాణాలకే ముప్పు ఉంటుందని, ఇతరుల ప్రాణాలకు సైతం హాని జరుగుతుందని పోలీసులు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాల డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని ఎస్పీ సూచించినట్లు పేర్కొన్నారు.

నర్సుల సేవ నిస్వార్థమైంది : డీడీఎంహెచ్‌వో

సమ్మేళనంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్

తొర్రూరు, ఆగస్టు 4: సమాజంలో నర్సుల సేవ నిస్వార్థమైందని డిప్యూటీ డీఎంహెచ్‌వో గుండాల మురళీధర్ అన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమత ఎంపీహెచ్ డబ్ల్యూ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య రంగంలో రోగులకు నర్సుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో సమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి, చైర్మన్ కే యాదగిరిరెడ్డి, డైరెక్టర్లు రాజేందర్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, ఆరోగ్యశాఖ ప్రతినిధులు కోటయ్య, సత్యవేదమణి, శ్రీనివాసస్వామి, కవిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక

శ్రీనివాస్, శంకర్

గార్ల, ఆగస్టు4: టీయూడబ్ల్యూజే మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్ అధ్యక్షతన కృష్ణతార ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రూపన్ శంకర్ ఎన్నికయ్యారు. సమావేశానికి హాజరైన నాయకులు గుండా వెంకటరెడ్డి, కందునూరి శ్రీనివాస్, ఎస్సై జీనత్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, కౌన్సిల్ సభ్యుడు రాము, వెంకటరమణ, యుగేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు

ఒకరి పరిస్థితి విషమం

బయ్యారం, ఆగస్టు 4: రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన ఆదివారం రాత్రి బయ్యారంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఇల్లెందు నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న డీసీఎం, బయ్యారం నుంచి ఇల్లెందు వెళ్తున్న రెండు ఆటోలు, ఒక తోపుడు బండిన గంధంపల్లి ఎస్‌బీఐ వద్ద ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలవగా, బయ్యారం మండలం బండ్లకుంట గ్రామానికి చెందిన సాయి కాలు నుజ్జునుజ్జు అయింది. విషయం తెలుసుకున్నఎస్సై తిరుపతి క్షతగాత్రులను మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నాడని, సంపత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై దీపికా రెడ్డి తెలిపారు. మండలంలోని శనిగపురం గ్రామానికి చెందిన బీ రాము, జీ వెంకన్న, ఏ అఖిల్ కలిసి పట్టణంలోని కంకరబోర్డ్ కాలనీకి చెందిన జాటోత్ రవికుమార్‌కు ట్రాన్స్‌కోలో ఉద్యోగం ఇప్పిస్తానని అతడి వద్ద రూ. 37లక్షలు తీసుకున్నారు. ఏండ్లు గడిచినా ఉద్యోగం రాకపోవడం, డబ్బులు సైతం తిరిగి ఇవ్వలేదని బాధితుల ఫిర్యదు మేరకు రవికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫార్మాసిస్ట్‌లను ఏర్పాటు చేసుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 4: నిబంధనల ప్రకారం మెడికల్ షాపుల్లో విధిగా ఫార్మాసిస్ట్‌లను నియమించుకోవాలని ఫార్మసిస్టుల సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు వేణు ఒక ప్రకటనలో తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ యాక్ట్ 1940 ప్రకారం ఫార్మసిస్టు మాత్రమే మందులు అమ్మాలని, రికార్డులను విధిగా నమోదు చేయాలన్నారు. ఇటీవల పలు దవాఖానల్లో జనరల్ మెడికల్ షాపుల్లో అవగాహన లేని వారు రోగులకు మందులు ఇవ్వడం వల్ల ఇబ్బందులు జరిగాయన్నారు. ఫార్మసిస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు తమ సర్టిఫికెట్లను కిరాయికి ఇవ్వకూడదన్నారు. ఎలాంటి తప్పులు జరిగినా ఫార్మసిస్టు పరిధిలోకి వచ్చి కేసులు నమోదు చేస్తారని, షాపుల లైసెన్స్‌లు, సర్టిఫికెట్లను రద్దు చేస్తారన్నారు.

గ్రామాల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్

మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు. ఆదివారం వేంనూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మారగాని రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం విదేశీ పర్యటనల పేరుతో జల్సాలు చేస్తున్నారని, గ్రామాల్లోని అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సతీశ్, హుస్సేన్, గోవర్ధన్, శ్రీనివాస్, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

హామీల అమలుపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

తొర్రూరు: ప్రజలకు మేలు చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ఏటీఎంలుగా మారాయని ఆరోపించారు. సొంత ఖర్చులతో 32 కిలోమీటర్ల మేర సాగునీటి కాల్వల్లో పిచ్చిమొక్కలను తొలిగింపజేశామని అసెంబ్లీలో ఎమ్మెల్యే చెప్పుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, పట్టణ అధ్యక్షుడు రవిబాబు, నాయకులు కుమార్, సురేశ్, రాజేశ్, యాదగిరి, శేఖర్, రాంబాబు, యాకయ్య, నవీన్, రాజు, విజయకుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లయ్య

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని కేటీఆర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి అమలు చేసి నిజాయితీ చాటు కోవాలన్నారు. తమ సమస్యల సాధన కోసం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పులి శ్రీను, భాస్కర్, రాధ, ఉపేందర్, జ్యోతి పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి

చిన్నగూడూరు, ఆగస్టు 4: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో పలు వసతి గృహాలను ఆదివారం ఆయన సందర్శించి అనంతరం మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల కాస్మొటిక్స్, మెస్ చార్జీలు పెంచాలన్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, బెడ్స్ అందించాలన్నారు. ప్రదీప్, నరేశ్, సందీప్, ప్రజ్వల ఉన్నారు.

'మా వాటా మాకు ఇప్పించాలి'

నిరసన తెలుపుతున్న రాంబాబు, తల్లి ధనమ్మ

నర్సింహులపేట, ఆగస్టు 4: 'మా తాత ఆస్తి మాకు ఇప్పించాలి' అని మండలంలోని పడమటిగూడెంలో ధారం రాంబాబు గ్రామ పంచాయతీ వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదకమలమ్మ (90) అనారోగ్యంతో 2022 జనవరి 22న మరణించిందని, భార్య మృతి తట్టుకోలేక భర్త నారాయణ (97) 25న మృతి చెందాడన్నారు. ఆ సమయంలో ఆస్తి కోసం ఐదుగురు కుమార్తెలు గొడవకు దిగారని, అప్పటి నుంచి తమ అమ్మ ధనమ్మకు రావాల్సిన వాటా రాకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు, గ్రామ పెద్దలు రెండేళ్లుగా వాయిదా వేస్తున్నారన్నారు.

పద్మశాలీల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

దంతాలపల్లి, ఆగస్టు 4: రాష్ట్రంలోని పద్మశాలీల సమస్యలు పరిష్కరించి, తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని పద్మశాలి సంఘం జిల్లా కోశాధికారి పెండెం రమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం దంతాలపల్లిలో మండల కార్యదర్శి మిట్టకొల సత్యనారాయణ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18న పద్మశాలీ సంఘం రాష్ట్ర ఎన్నికలు ఉంటాయన్నారు. సమావేశంలో జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, పులేందర్, జనార్దన్, అంకం సతీశ్, నాగార్జున్, భిక్షం, మాణిక్యం, రవికుమార్, ఉమేశ్, రమేశ్, శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

తొర్రూరు, ఆగస్టు 4: తల్లిపాలు బిడ్డకు ఎంతో విశిష్టమైనవని, సంపూర్ణ ఆరోగ్యం అందించే అన్ని గుణాలు ఉంటాయని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు కే రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనర్సింహరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తొర్రూరులోని రోహిత్ పిల్లల దవాఖానలో ఆదివారం తల్లిపాల విశిష్టతపై క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి బాలింతలకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. అనంతరం బెస్ట్ బేబి, బెస్ట్ మదర్‌లను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు తమ్మి రమేశ్, బోనగిరి శంకర్, డాక్టర్ రాంనర్సయ్య, యాదగిరిరెడ్డి, కిరణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రేగూరి వెంకన్న, రవీందర్‌రెడ్డి, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

గంగారం, ఆగస్టు 4: ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు మొల్కం లక్ష్మీనర్సు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ దినోత్సవానికి మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముడిగ రాంచందర్, సంఘం బాధ్యులు బ్రహ్మయ్య, వీరస్వామి, రామనాథం, శివకృష్ణ, రమేశ్, ఆదినారాయణ, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు యాప అశోక్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరెత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

108 వాహనంలో ప్రసవం


ఆరోగ్యంగా ఉన్న తల్లీబిడ్డలతో ఈఎంటీ షామీనా

డోర్నకల్, ఆగస్టు 4: తోడేళ్లగూడెనికి చెం దిన చింతకాల ప్రియాంక ఆదివారం ఉదయం పురిటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఖమ్మం తరలిస్తుండగా పురిటినొప్పులు అధికమయ్యాయి. దీంతో ఈఎంటీ షామీనా వాహనంలో ప్రసవం చేయగా, మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు.

వృద్ధుడిపై దాడి చేసిన వారిపై కేసు

డోర్నకల్, ఆగస్టు 4: వృద్ధుడిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. మండలంలోని ధాన్యతండాకు చెందిన బాదావత్ ఫకీరాకు ఇద్దరు కుమారులు, కుమార్తె. వారం రోజులుగా తండ్రిని పట్టించుకోవడం లేదు. భోజనం సైతం పెట్టాడం లేదు. జూలై 30న వృద్ధుడి కూతురు కొడుకు నవీన్, అతడి భార్య అఖిల ఫకీరాపై దాడి చేయగా, బాధితుడి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సమ్మేళనంలో పాల్గొన్న 1993-94 పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, ఆగస్టు 4: మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో 1993-94 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అభ్యుదయ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిలంచర్ల సతీశ్, నల్లతీగల రవి, ఎస్కే ఆఫ్జల్, కముటం శ్రీనివాస్, ఇమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, రామడుగు ధర్మాచారి, శ్రీనివాస్, స్వామి, యాకయ్య, సుస్మిత, రాజేశ్వరి, సుభద్ర ఉన్నారు. అదేవిధంగా జడ్పీఎస్ఎస్‌లో 1996-97 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు హరిహర గార్డెన్‌లో కలుసుకొని గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు ఉమాబాబు, కృష్ణమూర్తి, నమశ్వార్, రమేశ్‌రెడ్డి, రాజవీర్, సువర్ణ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు వెంకటేశ్, రమేశ్, వీరారెడ్డి, ఉపేందర్ ఉన్నారు.

సెంట్రల్ ఐమాస్ట్స్ డ్రైనేజీ పనుల ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 4: మండలంలోని మల్యాల గ్రామంలో జడ్పీ నిధులతో ఏర్పాటు చేయనున్న ఐమాస్ట్స్ లైట్లు, సైడ్ డ్రైనేజీ పనులను జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా ఆదివారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఐదేళ్లు జడ్పీ కోఆప్షన్‌గా ఉండి గ్రామానికి నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశానని, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం ప్రజలు మహబూబ్‌పాషాను శాలువాతో సత్కరించారు. ప్రత్యేకాధికారి ప్రవీణ్, సెక్రటరీ సుందర్‌నాయక్, ఆవుల వెంకన్న, వెంకటేశ్వర్లు, గిరిబాబు, ముత్తయ్య, లింగన్న, గణేశ్ పాల్గొన్నారు.